# కులదేవత

## శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

ఇప్పుడు లేదుగాని నా బాల్యంలో మీరు మా అగ్రహారం చూసి తీరవలసింది మా పట్టయ్య దేవినవరాత్రాలు చెయ్యడం మొదలుపెడితే మా గ్రామం కలియుగవైకుంఠంగా ఉండేది ఒకొక్కరు ఐందమైళ్ల దూరాన్నించి కూడా వచ్చి ఆ పదిరోజులూ మా గ్రామంలో ఉండి దేవిని దర్శించి జన్మలు తరింపచేసుకుని తిరిగి చక్కాపోవడం కద్దు ఆ పదిరోజులూ ఎవరింట్లో నిప్పు రాజేసేవారు కారు ప్రతియింటా ఎనిమిది తొమ్మిది కుటుంబాలు ఊరంతా కళకళలాడేది ఆ డబ్బు ఆ సంభారాలూ ఆ మనిషి వాంగూ ఆదేవి ఎట్లా సంపాదించుకొనేదో ఆమెకే ఎరుక !

ఇది సంవత్సరానికి ఒకసారి

ఇది కాక వారానికొకరోజు, ప్రతి శుక్రవారమూ, మా ఊళ్లో ఒక చిన్న తిరణాల నవరాత్రాలకు మా ఊరంతా పెళ్లిపందిరి అయితే, ప్రతి శుక్రవారమూ మా పట్టయ్యగారిల్లు పెళ్లిల్లే ఆనాడు ఆయన ఉపవాసముండి, సూర్యోదయాత్పూర్వమే నిత్యకృత్యాలు తీర్చుకుని, దేవిముందు కూర్చుని సూర్యాస్తమయం వరకూ నిశ్చలంగా తదేకధ్యానంలో ఉండేవాడు దీపాలు పెట్టేవేళకు ఆదేవి ఆయనకు సాక్షాత్కారం ఇచ్చేది అప్పుడు ఆయన వచ్చినవారందరి మనస్సులలోనూ ఉన్న కోరికలు కనిపెట్టి దేవిచేత వారి వారి వాంఛలు తీరేటట్టు వరాలు ఇప్పించేవాడు

ఆ విధంగా కోరికలు పెట్టుకుని వచ్చేవారు ఒక కొబ్బరికాయా, కుంకుమా తీసుకునివచ్చి, ఆయనచుట్టూ కూర్చుని, ఆయన దేవికి కుంకుమపూజ ప్రారంభించగానే తమతమ కుంకుమ పొట్లాలు విప్పి ఆయనచేతి కిందిపళ్లెంలో కుమ్మరిస్తూ ఉండాలి ఆయన పూజ అయిపోయే లోపుగానే పళ్లెంలో కుంకుమ అయిపోయినట్లయితే దేవి ఆయన నెత్తి అడుస్తుందని ఒక నమ్మకం ఉండేది అది ఎంతవరకూ నిజమో చెప్పలేము అది నిజమో అబద్ధమో తేలడానికి వీలయిన అవకాశం ఒక్కసారే కలిగింది అప్పుడు పట్టయ్య సహధర్మచారిణి బాలాంబగారు • ఆ విషయానికి మళ్లీ వస్తాను ముందు ఈ దేవిచరిత్ర సంగ్రహంగా చెప్పడం అవసరం

ఎందుచేతనంటే ఆమె పట్టయ్య స్వయంగా తెచ్చిపెట్టుకున్న దేవతకాదు ఆమె వారి కులదేవత అదీకాక ఈ దేవత మొదటినించీ ఒకతీరుగా లేదు ఆమెపూ ఆ వంశంలో ఒకతీరుగా జరగలేదు కూడానూ !

ఇప్పటికి 115 సంవత్సరాల క్రితం పట్టయ్యగారి ముత్తాతగారయిన పట్టయ్యగారు - ఆపేరే ఈయనకూ పెట్టారు - మొదటిసారి ఈ దేవతను కలలో చూశారట ఆమె నాలుగైదు సంవత్సరాల వయస్సుగల బాలికలాగు ఆ పట్టయ్యగారికి కనిపించి కంటనీరు కార్చుతూ తనను పెంచుకోమనీ, అట్లా పెంచుకున్నట్టయితే తనువంశాన్నంతా యుగాలపర్యంతం కంటికి రెప్పలాగు కాపాడుతాననీ అన్నదట ఈకలే ఆయనకు మూడుసార్లు వచ్చిందట అప్పటికా పట్టయ్యగారికి సంతులేక పోవడంచేతను ఆయన ఆబాలయందు అమితమక్కువ కలిగినటువంటివాడై ఆమెను పెంచుకో తీర్మానించినాడట.

తరవాత ఆయన ఆ ఊరి కమసాలిని పిలిచి తనకు కలలో కనిపించిన దేవి విగ్రహం మేలిమి బంగారంతో చేసి ఇవ్వమని ఆజ్ఞాపించినాడట అప్పుడా కమసాలి ఒక విగ్రహంచేసి చూపించగా పట్టయ్యగారు అసం

తృప్తుడై తను కలలో చూసిన కన్యలాగు లేదని ఆ విగ్రహాన్ని త్రిప్పి కొట్టినాడట. కమసాలి ఒకటి తరవాత ఒకటి మరి రెండు విగ్రహాలు చేసినా ముసలి పట్టయ్యగారికి తృప్తికలగలేదు. అప్పటికి కమసాలి ఆయనకు తోచి ఉంటుంది. పట్టయ్యగారు కలలోచూసిన దేవిని తను దైవ సహాయంలేక చిత్రించగలగడం ఎంత అసంభవమో.

భక్తుడు కనక ఆ కమసాలి వెంటనే స్నాతుడై నిష్టగా కూర్చుని, ఒకచేతితో బంగారపు కణిక పట్టుకుని ఆ దేవిని ధ్యానించడం మొదలు పెట్టాడట. కొంతసేపటికి ఆయనను ఎవరో స్పృశించినట్టు కాగా, ఆ భక్తుడు కళ్లు తెరిచి చూసేసరికి చేతిలో జగజ్జేగీయమానమైనటువంటిన్ని అపరిమిత సౌందర్యరాశిఅయిన కన్యక ఆకృతి కలదైనటువంటిన్నీ ఒక ప్రతిమ ఒకటి దృగ్గోచరమయిందట. అదిచూసి పట్టయ్యగారు పరమానంద భరితుడైనాడట.

(పట్టయ్య - నా సమకాలికుడైన పట్టయ్య - తన దేవతార్చనల్లో పెట్టుకున్న ప్రతిమ అదేనని ప్రతీతి. ఈ విగ్రహాన్ని నేను స్వయంగా చూశాను. ఎంత దేవత అయినా అంత వికారంగా ఎట్లావుంటుందో నాకర్థం కాకుండా ఉంది. అదీకాక నటురాతిమీద గీసిచూస్తే దానిలో బోలెడు రాగి- ఎక్కువ రాగీ తక్కువ బంగారమూ ఉన్నట్టు స్పష్టమౌతున్నది. నిజం "ఆవిడ"కే ఎరుక!)

ఆ పట్టయ్యగారు తన దేవిని కుమార్తెమాదిరిగా ప్రేమించుకున్నట్టు కనిపిస్తుంది. ఆయన పెద్ద సంస్కృత పండితుడూ కవీ కనక ఆమెమీద అనేక శ్లోకాలూ స్తవాలూ కట్టాడు. తన మునిమనమడి మాదిరిగా ఆయన దేవిముందు నిశ్చలంగా కళ్లుమూసుకుని కూర్చుని ధ్యానించినట్టు కనిపించదు. పైగా ఆయన ఆమెతో సరదాగా మాట్లాడేవాడనీ, ఆమెను అప్పుడప్పుడూ ప్రేమతో మందలించే వాడనీ అనుకోడానికి కూడా ఆధారం ఉంది. ఆయన ఆమెతో సంభాషిస్తూనే ప్రాణం విడిచాడని చెప్పుకుంటారు. ఆయన పెదవుల మీదా కళ్లలోనూ ప్రేమా చిరునవ్వూ అట్లాగే నిలిచిపోయినవట.

పట్టయ్యగారి కుమారుడు దేవపూజకు ద్వితీయ విఘ్నం చేశాడు. మొదటినించీ ఆమెను ఎరిగిఉండడం చేతనో ఏమో ఆయన ఆ దేవియెడల భయభక్తులు ప్రకటించలేదు. మరెవరైనా దేవియొక్క ప్రసంశతనముందు తెచ్చినట్టయితే ఆయన ఆ దేవిని తన "లంజ" అనీ, "భడవా" అని, "తొత్తు" అనీ అనేకవిధాలయిన అవాచ్యాలు పలికేవాడట. కాని పరమ పతివ్రతా శిరోమణి అయిన ఆయన భార్య - ఆమెనూ భర్త ఈ విధంగానే సంబోధించే వాడనుకో వచ్చును - ఆ దేవిముందు కూర్చుని ధ్యానించటం మొదలుపెడితే ఆదేవి ఆమెమీదికి వచ్చి "ఓరీ, దుర్మార్గుడా! నన్నీవిధంగా తూలనాడుతున్నందుకూ నిన్నుచంపి తినకపోతే నా పేరు లలిత కాదురా!" అని అన్నదట.

పట్టయ్యగారి కోడలు పేరుకూడా లలిత కావటంచేతనూ తూలనాడటమనేది దేవికి వర్తించినట్టే ఆమెకూ వర్తించటంచేతనూ, ఆ మాటలు దేవిమాటలో లలితాంబగారి మాటలో కనుక్కోటం కొంత కష్టంగా ఉండేది!

ఆ దేవి తనభక్తురాలినోటితో ఇట్లా తరుచుమాట్లాడుతూండేది. ఇట్లా ఉండగా పట్టయ్యగారి కొడుకు ఒక రాత్రి పూర్తిగాతాగి చేతులో కల్లుముంత పట్టుకుని వెకిలిగా నవ్వుతూ భార్య దేవిని పూజచేస్తున్న చోటికి వచ్చాడట. ఆనాడు శుక్రవారం.

అప్పుడు లలితాంబగారు దేవీవాక్కులతో ఈ విధంగా మొగుణ్ణి సంబోధించిందట.

"ఓరీ! నేను ఆకలితో దహించుకు పోతున్నాను. తండ్రిపోయిన నాటినించీ నాకు హారం (ఆహారం) లేదు. నాకేమయినా పెడతావా, నిన్ను విరుచుకుని తిననా?"

ఈ మాటలంటూ లలితాంబగారు పెద్దగుడ్లుచేసి, భయంకరంగా జుట్టువిరబోసుకుని మొగుడిమీదికి వచ్చిందట. అప్పుడాయన తన చేతుల్లోఉన్న కల్లుముంత ఆమెచేతికివ్వగా, ఆమె ఒక్క గుక్కనముంతెడు కల్లూతాగి స్పృహ తప్పిపడి పోయిందట!

ఏమైతేనేం ? పట్టయ్యగారి కొడుకు భయంకరమైన బలవన్మరణము పాలైన మాటమాత్రం నిజం !

ఆ తరవాత ఆయనకొడుకు హయాం వచ్చింది ఆయన అసలు పేరు ఎవరూ తలవలేదు ఆయన నందరూ హిరణ్యకశిపుడనేవారు దానికి అనేక కారణాలున్నై అందులో ఒకటి ఆయన పుత్రుడైన మా పట్టయ్య ప్రహ్లాదుడి మాదిరిగా బాలభక్తుడు కావటం

ఈ "హిరణ్యకశిపుడు" అనేక విధాల ప్రజ్ఞావంతుడు ఆయన అనేక శాస్త్రాలలో ఆరి తేరినవాడు ఆయన కాలిగోరికి పోలేవారు లేరు ఆయన సమకాలికులలో అయితే ఆయన కులదేవతను నిరాకరించాడు

"నేను ధీమంతుణ్ణి నేను ప్రజ్ఞావంతుణ్ణి ఈ క్షుద్ర దేవత నా ఘనతను చంద్రుణ్ణి రాహువల్లే కబళించి వేస్తున్నది మా కులాన్ని ఇది (దేవత !) కళంకం చెయ్యకుండా ఉండినట్లయితే నన్ను ఆ పరబ్రహ్మ కింద గణించిఉండేది లోకం !" అని ఆయన ఒకప్పుడు బహిరంగంగా అన్నాడట

ఆయన కొడుకు మా అపరప్రహ్లాదుడైన పట్టయ్య ఆయన అయిదేళ్ల కుర్రవాడుగా ఉండినప్పుడే తనతండ్రి శాసనాన్ని ఉల్లంఘించి దూలానికి వేలాడ గట్టబడిన దేవతార్చన పెట్టెతీసి ఆ దేవతను పూజించటం మొదలుపెట్టాడట తండ్రి కుర్రవాణ్ణి నయభయాల ఈ వెర్రి మాన్పెట్టు చెయ్యాలని చూసి విఫలుడై, "వీడు ప్రహ్లాదుడి వంటి పితృద్రోహి !" అన్నాడట

పట్టయ్య పెరిగి పెద్దవాడైనాడు దేవివారిఇంట్లో తిరిగి యథాస్థానంలోకి రావడమేకాక అదివరకు ఎన్నడూ పొందని ఔన్నత్యాన్ని పొందింది ఆమె సంతృప్తిపడ్డదనుకోటాని కేమీ సందేహంలేదు ఆమె ఇప్పుడు కులదేవతా ధర్మం నిర్వర్తించి పట్టయ్యకు అంగరక్షగా ఉండడమేకాక తనకోరకు వచ్చిన జనానికి వరాలివ్వడంకూడా ప్రారంభించింది పట్టయ్య దేవత ఆవిధంగా ఒకసంస్థ అయిందన్న మాట

చుట్టుపక్కల అనేక గ్రామాలనించి ప్రతి శుక్రవారమూ అనేకమంది స్త్రీలు-వరాలు కోరడంలో స్త్రీలకున్న నేర్పు కోరడానికి వాళ్లకుండే ఆవశ్యకతా పురుషుల కున్నట్టు కనిపించదు - బిడ్డలు కావలిసినవారూ, భర్తలు కావలిసినవారూ పట్టయ్యగారిల్లు పావనం చెయ్యసాగారు

ప్రపంచానికి - తనసాన్నిధ్యానికి వచ్చిన ప్రపంచానికి-అనేక సంవత్సరాలుగా ఇంత ఉపకారం చేసినపట్టయ్య తనకొరకై తాను ఒక్కవరం అడగలేదు దేవిని

ఇట్లా ఉండగా ఒకనాడు - ఒక శుక్రవారంనాడు - పట్టయ్యగారి భార్యామణి తనభర్త పూజచేస్తున్న కుంకుమ అయిపోతూండడం చూసింది !

అప్పటికె మూడురోజులనించీ భయంకరమైన గాలి తుపాను పశువులు చచ్చిపోతున్నై, మహావృక్షాలు ఆ ప్రచండమారుతం ముందు నిలవలేక పెళపెళా విరిగిపడుతున్నై, ఇళ్లు కుప్పున కూలిపోతున్నై, మళ్లీ సముద్రపు ఉప్పెనవచ్చి గ్రామాలన్నీ మునిగిపోతవని భయపడుతున్నారు

పట్టయ్య నిశ్చలంగా పూజచేస్తున్నాడు ఆనాడు వారింటికి ముగ్గురుమాత్రమే వచ్చారు పళ్లెంలో కుంకుమ అయిపోతున్నది పట్టయ్య సహధర్మచారిణి ఆలోచించింది లోపలికి వెళ్లింది పళ్లెంలో ఇంత కుంకుమ పోసుకుంది తూర్పుగా తిరిగి ఒక కోరిక కోరుకుంది ఆ కుంకుమ తెచ్చి పళ్లెంలోపోసి పక్కనే కూర్చుంది ఆమె మొహాన వికాసం తాండవించింది... .

"నీకు శీఘ్రమే పుత్రుడు కలుగుతాడు," అన్నాడు పట్టయ్య ఆమెను ఉద్దేశించి

పట్టయ్యయొక్క భక్తీ ఆయన దేవతయొక్క కీర్తీ దశదిశలా పాకినమాట నిజమేకాని ఆయనను నీరసంగా చూచినవాళ్లు లేకపోలేదు అటువంటివారిలోకల్లా ప్రముఖుడు మా ఊరు జ్యోతిష్కుడు సాంబయ్య

సాంబయ్య పట్టయ్య తండ్రికి శిష్యుడు "నేను హిరణ్య బ్రహ్మశిష్యుణ్ణి !" అని ఆయన మహాగర్వంగా చెప్పుకునే

వాడు "మా గురువుగారు సరస్వతికి సాధుడు, బ్రహ్మకు నాలుగు మొహాలు మా గురువుగారికి ముప్ఫైరెండు! పట్టయ్యా ఏట్టివెధవ!"

పట్టయ్యకన్న పెద్దవాడు సాంబయ్య

ఇటువంటి మాటలు పల్లెయూరివాళ్ల నోళ్లలో ఎక్కువ సేపు నానవు సాంబయ్య తననుగురించి తన కులదేవతను గురించీ మహా చులకనగా మాట్లాడుతున్నాడని పట్టయ్యకు తెలిసింది ఆయన ఒకనాడు సాంబయ్య దగ్గిరికి వచ్చి "నన్నేమయినా అను నా దేవతనెందు కంటావు?" అన్నాడు

"ఏమిటి? అయితే నీదేవత వట్టి వీటిముండ కాదా?" అన్నాడు సాంబయ్య ఆశ్చర్యంతో

"నా దేవత తలుచుకుంటే నిన్ను కాదు పద్నాలుగు లోకాలును క్షణంలో మాడ్చి పారెయ్యగలదు జాగర్త!" అన్నాడు పట్టయ్య

పద్నాలుగు లోకాల పేర్లూ చెప్పమన్నాడు సాంబయ్య. ఆ తరవాత కొంత అనవసర ఘర్షణ జరిగింది

"మాడబ్బాయి, పట్టయ్యా! నీ బోడిదేవత ఏమిటో చేస్తున్నదనుకుంటున్నావు నీకు వరప్రసాదంగా కొడుకు నిచ్చిందనుకున్నావు నీకు ఈ సంవత్సరం కొడుకుపుడతాడని ఏ జ్యోతిష్కుడైనా చెబుతాడు నీ దేవత నీకు వరా లివ్వక్కర్లేదు నీ కొడుకు జాతకం నే నదివరకే గుణించాను చూడు మీ వరప్రసాదరావు నీకూ నీ తండ్రికి అపఖ్యాతి తెస్తాడు అంతదుర్మార్గుడు పుట్టబోడు పెరగబోడు కాని ఒకటి కాస్త మెరుగుగా కనిపిస్తుంది వాడు పదహారు సంవత్సరాలకన్న జీవించడు పో! నీ దేవతనడుగు ఆ లంజ కూతురు ఎంతవరకు తప్పించగలదు కనుక్కో!"

ఈ మాటలువిని పట్టయ్య పాలిపోయినాడు ఆయన మారు మాట్లాడకుండా ఇంటికి వెళ్లిపోయినాడు

ఆ తరవాత కొద్దిరోజులకే ఊరంతా పాక్కిపోయింది ప్రతి శుక్రవారమూ పట్టయ్యగారింటికి ఎవరినీ రానివ్వటం లేదని. పట్టయ్యకూడా ఎవరికీ కనిపించటం మానేశాడు

రోజులు గడిచిపోయినై వరప్రసాదరావు పెరిగి పెద్ద వాడైనాడు సాంబయ్య జోస్యం ఫలించేటట్టే కనిపించింది ప్రసాదరావువంటి పరమ దుర్మార్గుడు పుట్టబోడు. వాడు మా గ్రామాన్ని మూడువేసం కాలలు పట్టుపడకుండా కాల్చాడు దొంగతనాలు చేశాడు కుక్కపిల్లలనూ పిల్లికూనలనూ కోరతవేశాడు హింసించడం కన్న వాడికి ఎక్కువ ఉత్సాహకరమైన కార్యం ఉన్నట్టు కనిపించలేదు

ఊళ్లో వాళ్లు వాణ్ణి సహించలేక పోయినారు. అనేక సార్లు చావగొట్టారు ఏమీ లాభంలేక పోయింది పదిహేన్నోండేళ్లు రాగానే వాడు స్త్రీలమీదికి దృష్టితిప్పాడు ఆడవాళ్లను వెంబడించడం వాళ్లు స్నానాలు చేసేటప్పుడు ఎదురుగా నిలబడడం మొదలైన పనులయందు వాడికి అభిలాష జాస్తిఅయింది

ఊళ్లో కర్రకారువాణ్ణి సర్పహతప్పి పొయ్యేటట్టు కొట్టారు పెద్దలు పట్టయ్య దగ్గిరికివెళ్లి మొరపెట్టుకున్నారు

పట్టయ్య గడ్డాలూ మీసాలూ పెరిగి వాల్మీకిమహర్షి మాదిరిగా ఉన్నాడు ఆయన గొంతుకూడా తుప్పుపట్టిన మోతమోగటం మొదలు పెట్టింది ఆయన పెద్దల మొర విన్నాడు. నవ్వాడు

"శ్రీకృష్ణుడు మీమధ్య తిరుగుతుంటే కనుక్కోలేరు వాడు దేవీ ప్రసాదుడు దుర్మార్గుడెట్లా అవుతాడు?"

పెద్దలు తృప్తిపడలేదు కాని వెళ్లిపోయినారు వరప్రసాదరావు చిన్నతనంలో పోతాడని మాకురూఢి అయింది ఎట్లాపోతాడో కూడా ఊహించుకో గలిగాం ఏరాత్రివేళో ఎవరో ఒకరు వాణ్ణి చితకపొడిచి చెరువులో పారేస్తారు

కాలం గడిచిపోయింది వరప్రసాదరావు ఊళ్లో ధాన్యపు కుప్పలూ, గడ్డివాములూ తగలపెడుతూ తక్కువ జాతి ముండలతో విచ్చలవిడిగా తిరుగుతున్నాడు కాని వాణ్ణి పట్టుకోవటం ఎవరిచేతా కాలేదు కాపలా కాచే వాళ్లు కాస్తుండేవాళ్లు వాములంటుకునేవి.

ఇంతలో వాడికి పదిహేనేళ్లు నిండినై, పట్టయ్య వీధి ముఖం చూశాడు అందరూ ఆశ్చర్యపడ్డారు

పట్టయ్య పన్నెండేళ్ళనించీ కొడుకు ఆయుర్దాయం కోసరం దేవతకు ఎదురుగా కూర్చుని తపస్సుచేస్తున్నాడని వదంతి పడ్డది సాంబయ్యకు చేతబడి చేస్తున్నాడని కొందరన్నారు

పట్టయ్య సాంబయ్యఇంటికి వచ్చాడు

“నా దేవత ప్రసన్నురాలయింది నా కొడుకుకు మారుగా నేను చచ్చిపోవటానికి అనుజ్ఞపొందాను ఇప్పుడేమంటావు?” అన్నాడు పట్టయ్య

“నీ మొహం నాకు చూపించకు తక్షణం ఇక్కణ్ణించి లేచిపో!” అన్నాడు సాంబయ్య

ఆ తరవాత నెలరోజులకే జరిగింది ఘోరం పట్టయ్యా కొడుకూ నదినించి స్నానంచేసి వస్తున్నారు వారింటిపక్క మలుపు అవతలనించి వేగంగా వచ్చింది ఓవరుసీరుగారి మోటారు పట్టయ్య కుడివైపుకు పరిగెత్తాలని ప్రయత్నం చేశాడు, ఆక్షణంలోనే ప్రసాదరావు ఎడమవైపుకు పరిగెత్తాలని ప్రయత్నం చేశాడు. ఇద్దరూ ఒకరినొకరు డీకొన్నారు కారు ఇద్దరినీ డీకొన్నది

ఆ ఆర్తనాదంలో బ్రేకుల చప్పుడు మిళితమై గుండెలు నీరైపోయే మోతగా పరిణమించింది

అందరూ పరిగెత్తుకుని వచ్చారు తండ్రి కొడుకులను ఇల్లుచేర్చారు పట్టయ్యకు దాదాపు గాయంఏమీ కాలేదు వరప్రసాదరావు తక్షణం చచ్చిపోయి ఉండాలి అతని శరీరం పప్పు పప్పయింది అతని మొహం భయంకరముగా అణుచుకుపోయింది

కొద్దిసేపట్లో పట్టయ్యకు స్పృహవచ్చింది తలఎత్తి పక్కనపడివున్న కొడుకు కళేబరంచూసి, కెవ్వున అరిచి స్పృహతప్పి పడిపోయినాడు

క్రమంగా పట్టయ్యనాడి బలహీనం అయిపోయింది శరీరం చల్లబడ్డది పట్టయ్య అత్యాశ్చర్యకరంగా పరలోకానికి వేంచేశాడు.

ఆ తరవాత అయిదు నిమిషాలకు వరప్రసాదరావు లేచి కూర్చున్నాడు ఆదృశ్యం చూసి అంతా పరిగెత్తిపోయినారు ఆ భయంకరమైన మొహంలో ఆప్రశ్నార్థకమైన చూపు దుర్భరంగా ఉంది

ఒకరికని చేసిన దహనసంస్కార ప్రయత్నాలు మరొకరికి ఉపకరించినై

ఈ విచిత్రవార్త సాంబయ్యకు తెలిసింది ఆయన ఈ వార్త విని నమ్మలేక పోయినాడు చాలాసేపు ఆలోచించి కర్రతీసుకుని బయలుదేరాడు ఆయన నేరుగా ప్రసాదరావు పడుకుని ఉన్న పక్కదగ్గిరికి వెళ్లాడు

ఇద్దరూ ఒకరినొకరు తీక్ష్ణంగా చూసుకున్నారు

“నన్నెరుగుదువా?” అన్నాడు సాంబయ్య

‘ఎరుగుదును నా యింట్లోనించి ముందు బయటికిపో!’

“నీదేవత నిన్నేంచేసిందో చూడు! అనుభవించు తప్పేదేముంది?” అని సాంబయ్య తనఇంటికి వచ్చేశాడు

మాఊరి నడిమధ్య ఎంత అసామాన్య విషయం జరిగిందో ఎవరూ ఊహించనైనా లేదు ప్రసాదరావు వెనకటి మాదిరిగా ఇళ్ళూ వాములూ తగలపెట్టకపోవడం అసామర్థ్యం వల్లననుకున్నారు

ఒకనాడు ప్రసాదరావు తనతల్లిని చెయ్యిపట్టుకుని దగ్గిరికిలాగ జూశాడని ఊరంతా పాక్కిపోయింది

“చింత చచ్చినా పులుపు చావలేదుతే!”
అన్నారు మావూరివాళ్లు

---

మన్మథ శాస్త్రము
ముఖ్యముగ అందఱు చదువవలసినది
వెల 8 అణాలు
ది ఓరియంటల్ బుక్ డిపో మద్రాసు